విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
సోమవారం 17 మార్చి 2025




వివరాలు 8లో

## అలరించిన సాహితీ సమావేశం



వివరాలు 8లో

ఉగాది వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో వైభవంగా జరుపుకోవాలి

స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

## గంటాను కలిసిన స్టార్ డైరక్టర్ అనీల్ రావిపూడి





వివరాలు 8లో

### రాష్ట్రంలోనే ఎలమంచిలి నియోజకవర్గం

## మొదటి స్థానంలో నిలబెడతా..

### ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్




ఎలమంచిలి, మార్చి 16, ప్రభాతవార్త: రాష్ట్రంలో ఎలమంచిలి నియోజకవర్గంను మొదటిస్థానంలో నిలబెడతానని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అన్నారు. నియోజకవర్గంలోని అచ్యుతాపురం ఎమ్మెల్యే నివాసం వద్ద ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ఎలమంచిలి

తరువాయి 8లో..

## ఘనంగా పుష్ప యోగోత్సవం



(నక్కపల్లి, ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణ ఉత్సవాల్లో భాగంగా శనివారం అర్ధరాత్రి పుష్ప యాగో త్సవం ఘనంగా నిర్వహించారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అద్దాల మండపంలోఊయలలో పూలతో అలంకరించి ఉత్సవమూర్తులకు పవళింపు సేవ చేశారు. ఆదివారం ఆలయానికి ఊహించిన విధంగా భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆదివారం తీర్థం కిటకిటలాడింది.

### పెరుగుతున్న ట్రాఫిక్‌కు ధీటుగా..

# రోడ్లు, ఫ్లయ్ ఓవర్లు

**త్వరితగతిన సిద్ధం చేసేలా ప్రణాళిక**

**ఎమ్మెల్యే గంటాతో చర్చించిన వి.ఎం.ఆర్.డి.ఎ. చైర్మన్**

విశాఖపట్నం, మార్చి 16, ప్రభాత వార్త : భీమిలి నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలు కల్పన కోసం ప్రతిపాదిత ప్రణాళిక గురించి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుతో వి.ఎం.ఆర్.డి.ఎ. చైర్మన్ ఎం. ప్రణయ గోపాల్ ఆదివారం చర్చించారు. భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు సిద్ధమయ్యే సమయానికి అవసరమైన రోడ్లు, ఫ్లయ్ ఓవర్లు వంటి సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా వి.ఎం.ఆర్.డి.ఎ. చైర్మన్ కు గంటా సూచించారు. ప్రజలు



హర్షించేలా ఎలివేటెడ్ కారిడార్లు, కనెక్టింగ్ రోడ్లు, ఫ్లయ్ ఓవర్లు డిజైన్ చేయాలన్నారు. ఆనందపురం జంక్షన్ లో అస్తవ్యస్తంగా ఉన్న ట్రాఫిక్ క్రమబద్ధీకరించేలా ప్రణాళిక రూపొందించాలని వి.ఎం.ఆర్.డి.ఎ. ఇంజనీరింగ్ అధికారులకు చెప్పారు. భీమిలి నియోజకవర్గంలో అభివృద్ధికి ఎక్కువ అవకాశాలున్నాయని, తాము ప్రతిపాదించిన రోడ్లు, ఫ్లయ్ ఓవర్లు తదితరాల ప్రాంతాల

తరువాయి 8లో..

# ఈ కలెక్టర్‌లు.. యువతకు స్ఫూర్తి

**ఆకట్టుకున్న అనకాపల్లి, పాడేరు జిల్లాల కలెక్టర్ల యోగాసనాలు**

**శారీరక శ్రమతో ఆరోగ్యం**

**ప్రతిరోజు ఒక గంట సమయం వ్యాయామానికి కేటాయించాలి**

**జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్**

అనకాపల్లి, మార్చి 16, ప్రభాత వార్త : పాలనాపరంగా ప్రతి క్షణం బిజీగా ఉంటూ కూడా యువతకు స్ఫూర్తిని అందించే కార్యక్రమాలు అనకాపల్లి, అల్లూరి జిల్లాల కలెక్టర్లు చేపడుతుంటారు. ఆరోగ్యమే మహాభాగ్యము అని చెప్పడమే కాకుండా ఆచరణాత్మకంగా

తరువాయి 8లో..



## జీర్ణకోశ వ్యాధులు -నివారణ సమస్యలు

### అల్లోపతీ, హోమియో వైద్యుల సదస్సు

విశాఖపట్నం, మార్చి 16, ప్రభాత వార్త : ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ హెూమోయోపతిక్ మరియు కిమ్స్ హాస్పిటల్ వైద్యులు సంయుక్తంగా, నగరంలో సిరిపురం నందున్న బాయ్ హాల్ ( టైకూన్ హెూటల్ బిల్డింగ్ ) లో ఆదివారం జీర్ణకోశ వ్యాధులపై ఆల్లోపతీ వైద్యులు మరియూ హెూమియో వైద్యుల సదస్సు నిర్వహించారు. సంయుక్తంగా నిర్వహించిన ఈ సదస్సులో చికిత్సల ద్వారా రోగికి మెరుగైన వైద్యం అందించాలని ఒక ఒడంబడిక చేసుకున్నారు. ముందుగా డాక్టర్ చలపతిరావు




ఆచంట జిఐ ఎండోస్కోపీ లో థిరాప్యూటిక్ ఇంటర్వెన్షన్స్ పైన తగిన సూచనలు చెప్పారు. తదుపరి డాక్టర్ మురలీధర్ నంబాడ చిన్న, పెద్ద ప్రేగులు మరియు మలద్వారం యొక్క సమస్యలు పైన వారు జరిపిన శస్రచికిత్సల యొక్క విడియో రూపంలో ఉపన్యసించారు. అనంతరం సీనియర్ హెూమియో వైద్యులు డాక్టర్ కే.శర్మ , సంస్థ జాతీయ సంయుక్త కార్యదర్శి డాక్టర్ జి. రాజేంద్ర ప్రసాద్ జీర్ణకోశ

తరువాయి 8లో..



### పటిష్ఠమైన విద్యుత్ సరఫరాకు

## ప్రభుత్వం చర్యలు

### సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేసిన గంటా

- వార్త 8లో..

## నిబంధనలన్నీ పక్కాగా పాటించాల్సిందే..

- **జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన చర్యలు తప్పవు...**
- **పగడ్బందీ గా ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలు.**
- **జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు..**

ఎలమంచిలి ,మార్చ్ 16, ప్రభాతవార్త: జిల్లాలోని సోమవారం నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి బోర్డు, ఓపెన్ స్కూల్ పబ్లిక్ పరీక్షలు నిర్వహణలో నిబంధనలన్నీ పక్కాగా పాటించాల్సిందేన ని జిల్లా విద్యాశాఖ అధికారి గడ్డి అప్పారావు నాయుడు కోరారు. అనకాపల్లి భీముని గుమ్మం జీవీఎంసీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగిన పదో తరగతి పరీక్షల నిర్వహణ అధికారులు, స్క్వాడ్ బృందాల సమావేశంలో, ఆయన మాట్లాడారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలో జరిగిన, ఏ రూపంలో ఎవరు భాగస్వాములైన కఠిన చర్యలకు బాధ్యులు అవుతారని హెచ్చరించారు. ఉద్యోగాలతో పాటు క్రిమినల్ చర్యలకు బాధ్యులుగా కాకుండా అన్ని జాగ్రత్తలతో పరీక్షలు నిర్వహించాలని అన్నారు . నిబంధనలన్నీ పరిశీలించి పరీక్షలు నిర్వహణ పక్కగా నిర్వహించాలన్నారు. పరీక్షలకు హాజరయ్యే



విద్యార్థులకు కేంద్రాలలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. పరీక్షా కేంద్రాలతో పాటు పరిసరాల్లో కూడా ఎటువంటి ఇబ్బందికరమైన సామాగ్రి లేకుండా చూసుకోవాలన్నారు. ముఖ్యంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్రాలలో కి సెల్ఫోన్లు ,వాచీలు ,తదితరు ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు .అందరూ హాల్ టికెట్స్ ను ముందుగా తనిఖీ చేయాలన్నారు. అభ్యర్థులందరి నీ తనిఖీ చేసి కేంద్రాలలోకి అనుమతించాలన్నారు. పదవ తరగతి బోర్డు

తరువాయి 8లో..

### పుట్టిన ప్రతి బిడ్డకూ టీకాలు వేసేలా

# అందరు కృషి చేయాలి

**జాతీయ టీకా దినోత్సవం విజయవంతం**

**కొండలపైన చిన్నారులకు టీకాలు.చింతూరు ఐ టీ డి ఏ పి ఓ అపూర్వ భరత్.**



చింతూరు మార్చి 16 ప్రభాతవార్త. జాతీయ టీకా దినోత్సవం సందర్భంగా మాన్యంలోని మారుమూల కొండలపై ఉన్న కొండారెడ్ల చిన్నారులకు టీకాలను పూర్తి చేసింది వైద్య ఆరోగ్య శాఖ. ఈ సందర్భంగా ఐ టీ డి ఏ పి ఓ అపూర్వ భరత్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 16 వ తేదినీ జాతీయ టీకా (వాక్సినేషన్ డే) దినోత్సవము గా భారత దేశం అంతటా పాటిస్తున్నారని, టీకా లేదా వ్యాక్సిన్ పిల్లలలో వ్యాధినిరోధకత స్థాయిని పెంచి, ఆరోగ్య సంరక్షణకు

తరువాయి 8లో..



# చిరస్మరణీయుడు పొట్టి శ్రీరాములు...



ఎలమంచిలి, మార్చి 16, ప్రభాతవార్త: పొట్టి శ్రీరాములు 125 జయంతి సందర్భంగా పట్టణంలోని మెయిన్ రోడ్డు కూడలి వద్ద పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్యులు, వాసవి క్లబ్ , వనితా క్లబ్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్త పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలో వేశారు. అనంతరం మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణకు ప్రాణత్ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగు వారందరికీ చిరస్మరణీయుడు అని ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం 1952 అక్టోబర్ 19 నుంచి డిసెంబర్ 15 తేదీ వరకు దీక్ష చేశారని దీక్ష చివరి రోజు ప్రాణాలు వదిలారని, ఆయన పోరాట ఫలితంగా 1953 అక్టోబర్ ఒకటి నాకు కర్నూలు రాజధాని ఆంధ్రప్రదేశ్ ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రం, రాజేష్, రూప, లక్ష్మి , రమ, ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## నేటి నుండి పదో తరగతి పరీక్షలకు అంతా సిద్ధం..

ఎలమంచిలి ,మార్చి 16, ప్రభాతవార్త: పట్టణములోని నేటి నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు నాలుగు సెంటర్ల నుండి 873 మంది విద్యార్థులు పరీక్షలు హాజరవుతున్నట్లు విద్యాశాఖ అధికారులు తెలియజేశారు. పట్టణములోని జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్, శ్రీ చైతన్య పాఠశాల, సెంట్ మేరీస్ హై స్కూల్, జిల్లా పరిషత్ హై స్కూల్ కొత్తపేట, నందు పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలియజేశారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధిస్తున్నట్లు తెలిపారు.

## గొప్ప మహనీయుడు పొట్టి శ్రీరాములు



అనకాపల్లి, మార్చి 16, ప్రభాత వార్త : భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని జిల్లా అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్ అన్నారు. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి ని పురస్కరించుకొని కైలాసగిరి, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై, పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు అర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ప్రాణ త్యాగం చేసిన గొప్ప మహనీయుడు పొట్టి శ్రీరాములు అని ప్రశంసించారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆయన చేసిన త్యాగం చిరస్మరణీయమని అన్నారు. స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని పలుమార్లు జైలుకు వెళ్లిన పొట్టి శ్రీరాములు, ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో తెలుగు ప్రజల హక్కుల కోసం ఉద్యమించి ఆమరణ నిరాహారదీక్ష చేపట్టి అమరులయ్యారని పేర్కొన్నారు. ఆయన త్యాగఫలితంగా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు అయ్యిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు, ఇన్స్పెక్టర్లు శ్రీ రామకృష్ణారావు, మన్మథరావు, ఆర్ఎస్ఐ ఆదినారాయణ, ఇతర పోలీసులు పాల్గొని, అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు.

## ఆంధ్రరాష్ట్రం పొట్టి శ్రీరాములు త్యాగఫలం



అనకాపల్లి, మార్చి, 16, ప్రభాత వార్త : అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించారు. జిల్లా రెవిన్యూ అధికారి వై ఎస్ వి కె జి ఎస్ ఎల్ సత్యనారాయణరావు అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16న మద్రాసు, జార్జిటౌన్, అణ్ణాపిళ్ళై వీధిలోని 165వ నంబరు ఇంటిలో గురవయ్య, మహాలక్ష్మమ్మ దంపతులకు జన్మించారని తెలిపారు. వారి పూర్వీకులది ప్రస్తుత ప్రకాశం జిల్లా లోని కనిగిరి ప్రాంతంలోని పడమటిపల్లె గ్రామమని, స్వర్గీయ పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితంగా ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు గాందేయమార్గంలో నిరాహారదీక్ష చేసి ఆశయసాధన కోసం కర్తవ్య దీక్ష సాధనకు ప్రాణాలను తృణప్రాయంగా వదిలి అమరజీవిగా నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు




అనకాపల్లి, మార్చి 16,: ప్రభాత వార్త : తెలుగు జాతి గుండె చప్పుడు పొట్టి శ్రీరాములు ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ నాయకులు గంగుపాం నాగేశ్వరరావు అన్నారు. మెయిన్ రోడ్ లో గల పొట్టి శ్రీరాములు మినీ కళ్యాణ మండపంలో జరిగిన జయంతి వేడుకలకు ఆయన హాజరయ్యారు. పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పొట్టి శ్రీరాములు, తెలుగు తల్లి వేషధారణ పోటీలు నిర్వహించారు. ఇందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఎంఎల్ నరసింహం, కొల్లూరి పార్వతి, పేరూరి చిన్ని స్వామి, వెలగా కాశీపతి, పిల్లా వరహా శ్రీనివాసరావు, వంకాయల ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## టైలర్స్ నూతన కార్యవర్గం ఎంపిక..



ఎలమంచిలి ,మార్చ్16, ప్రభాతవార్త : పట్టణములోని పి. వి. కాంప్లెక్స్ ఆవరణలో యలమంచిలి మండల టైలర్స్ కో ఆపరేటివ్ సొసైటీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా న్యూ నవ్యంధ్ర రాష్ట్ర టైలర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అతికినిశెట్టి సత్యనారాయణ ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ టైలర్స్ వృత్తి కి రోజు రోజు కి ఆదరణ తగ్గిపోతుందని రెడీమేడ్ వస్త్రాలు తక్కువ ధరకే అందుబాటులో వస్తునందున ,ప్రజలు ఎక్కువ గా వాటి మీదే మక్కువ చూపిస్తునందున ఈ వృత్తి కి పూర్తిగా ఆదరణ తగ్గిపోయినందున, టైలరింగ్ లో కుటుంబ పోషణ సరిపడినంత ఆదాయం రాకపోవడంతో వేరే కూలి పనులు ఆశ్రయస్తూ ఆ పనులు చేయలేక తిరిగి ఇదే వృత్తిలో చాలి చాలని ఆదాయం తో జీవితాలు గడుపుతున్నారు. ప్రభుత్వం టైలరింగ్ కాపాడాలని ఈ వృత్తి భవిష్యత్తు లో అంతరించి పోయే పరిస్థితి వచ్చేలా ఉందనిపిస్తుందని. ఇటువంటి పరిస్థితి లో ప్రభుత్వం టైలర్ లను ఆదుకోవాలని అన్నారు. 50.సవత్సరాలు నిండిన టైలర్స్ కు పించన్లు మంజూరు చేయాలని, టైలరింగ్ షాప్ లకు 150 యూనిట్లు ఉచిత విద్యుత్ అందించాలని, ఆధునిక కుట్టు మిసన్లు కొనుగోలు చేసుకొనుటకు సబ్సిడీ తో కూడిన రుణాలు ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. సొసైటీ అధ్యక్షుడు. వియ్యపు సత్యనారాయణ మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం అసంఘటిత కార్మికుల కోసం ప్రవేశ పెట్టిన ఈ శ్రమ పథకం లో టైలర్స్ అందరూ పేర్లు నమోదు చేసుకోవాలని రెండు లక్షలు ప్రమాద బీమా సౌకర్యం ఉచితం గా అందిస్తున్న%శీ%దున టైలర్స్ అందరు స్థానిక లేబర్ ఆఫీస్ లో పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు. ఎన్నో ఏళ్లుగా టైలర్స్ కు సామజిక భవనం కోసం ఎదురు చూస్తున్నామని ఇప్పటికయినా నాయకులు మాకు స్థలం కేటాయించాలని కోరారు. ప్రస్తుత కార్యవర్గం లో చేర్పులు మార్పులు తో నూతన కార్యవర్గం ప్రకటించారు. గౌరవ అధ్యక్షులు గా దవళేశ్వరపు సూరిబాబు. అధ్యక్షులు గా. వియ్యపు సత్యనారాయణ. ప్రధాన కార్యదర్శి. దుప్పట్ల శేషు బాబు, ఉపాధ్యక్షులు. పిల్లా శివ,సహాయ కార్యదర్శి. గిడుతూరి అప్పారావు, కోశాధికారి. కట్టా సత్యనారాయణ,సలహాదారులు. మళ్ల శ్రీనివాస్. మహిళా అధ్యక్షురాలు వేగి విజయ, కే భద్రరావు,వి. సత్తిబాబు, వై. నాయుడు,పసగడుగుల రమణ ఎన్నికయ్యారు. ఎన్నికైన సభ్యులందరికీ అభినందనలు తెలియజేశారు.

## పదవ తరగతి పరీక్షల కోసం పటిష్ట బందోబస్తు : జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



అనకాపల్లి, మార్చి 16, ప్రభాత వార్త : ఎస్.ఎస్.సీ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ 17 నుండి ఏప్రిల్ 1 వరకు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు వ్రాత పరీక్షలు నిర్వహించబడనున్న నేపథ్యంలో, పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. అనకాపల్లి జిల్లాలో మొత్తం 107 పరీక్షా కేంద్రాల్లో 22,042 మంది విద్యార్థులు (బాలురు - 10,435, బాలికలు - 10,339) పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాలకు సంబంధించిన ముఖ్య సూచనలు చేశారు. విద్యార్థులు ఉదయం 9:00 గంటలకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, పరీక్ష పూర్తయ్యే వరకు అభ్యర్థులు పరీక్షా కేంద్రం నుండి బయటికి వెళ్లడానికి అనుమతి లేదని అన్నారు. సున్నితమైన పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయబడిందని, హాల్లోకి చీఫ్ సూపరింటెండెంట్ తప్ప ఎవరూ మొబైల్ ఫోన్ తీసుకురావద్దని తెలిపారు. అభ్యర్థులు హాల్ టికెట్ తప్పనిసరిగా తీసుకురావాలని, సెల్‌ఫోన్‌లు, క్యాలిక్యులేటర్లు, బ్లూటూత్ డివైజులు, స్మార్ట్ వాచ్‌లు తదితర ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించబడవని అన్నారు. పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్, ఇంటర్నెట్ షాపులు మూసివేయాలని ఆదేశించామని,పరీక్షా కేంద్రాల వద్ద గుమికూడడం నిషేధమని, 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. విద్యార్థులు ఎటువంటి మాల్‌ప్రాక్టీస్ లేదా అనైతిక చర్యలకు పాల్పడితే, ఏపీ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ మాల్ ప్రాక్టీస్ అండ్ అన్‌ఫైర్ మీన్స్) యాక్ట్, 1997 ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం మంచినీటి సదుపాయం పరీక్షా కేంద్రాల్లో ఏర్పాటు చేయబడిందని, బ్యాగులు, మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల భద్రతకు పూర్తి బాధ్యత అభ్యర్థులదేనని తెలిపారు.

# రేబాక ఆలయానికి పోటెత్తిన భక్తులు



నక్కపల్లి, మార్చి 16, ప్రభాతవార్త: మండలంలోని రేబాక గ్రామంలోని గూడుపమ్మతల్లి ఆలయాన్ని ఆదివారం పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. మూడు దశాబ్దాల చరిత్ర వున్న ఈ ఆలయాన్ని శక్తి కేంద్రంగా మార్పు చేశారు. అష్టాదశ శక్తి పీఠాలకు చెందిన అమ్మవారి దేవతామూర్తులు, అష్టలక్ష్మి సరస్వతీ, గాయత్రీ మందిరం, నవదుర్గలు, అప్పరసలు, నాగదేవత, సుబ్రహ్మణ్యస్వామి, కాల భైరవుడ , దత్తాత్రేయుడు, తదితర మందిరాలను నిర్మించారు. శక్తి కేంద్రంగా నిర్మితమైన గూడుపమ్మతల్లి ఆ లయాన్ని దర్శించుకోవడానికి అనేక ప్రాంతాల నుంచి భక్తులు రేబాక వస్తున్నారు. ఆలయ ధర్మకర్త గొట్టుముక్కల శ్రీహరి రాజు ఆధ్వర్యంలో భక్తుల కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతీ రోజూ భక్తుల గోత్రనామాలతో ఈ ఆలయంలో పూజలు జరుగుతున్నాయి.

## పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

### ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి: ఎంఈఓ నరేష్

(నక్కపల్లి ,ప్రభాతవార్త ) మండలంలోని ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాల్లో సోమవారం నుంచి ప్రారంభమైతున్న 10వ తరగతి పరీక్షలకు అన్ని కేంద్రాల్లోనూ అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని పరీక్షలు పూర్తయ్యేంత వరకు సహకరించాలని ఎంఈఓ నరేష్ స్థానిక విలేకరులకు ఆదివారం తెలిపారు. మండలంలోని ఐదు కేంద్రాల్లో ఈ పరీక్షలు జరుగుతాయని అందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. నక్కపల్లి బాలికల ఉన్నత పాఠశాల, నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , నక్కపల్లి లో గల రెసిడెన్షియల్ పాఠశాల , వేంపాడు, గొడిచర్ల ల లో మొత్తం ఐదు సెంటర్లలో 926 మంది పిల్లలు పరీక్ష లకు హాజరవుతున్నారని వారికి అన్ని కేంద్రాల్లోనూ ఇబ్బందులు లేకుండా జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు ఫ్యాన్లు విద్యుత్తు మంచినీరు టాయిలెట్లు వంటి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని చెప్పారు . సోమవారం నుండి ఉదయం 9:30 నుండి పరీక్షలు నిర్వహించబడతాయని సమయం మూడు గంటల 15 నిమిషాలు ఉంటుందని చెప్పారు. పరీక్ష కేంద్రానికి అరగంట ముందే చేరుకోవాలని సూచించారు. పరీక్ష పేపర్ ని ముందుగా 15 నిమిషాలు బాగా చదువుకుని అర్థం చేసుకోవడం కోసం అవకాశం ఇవ్వబడుతుందని చెప్పారు. పరీక్ష పేపర్లు నాలుగు రోజుల క్రితమే పోలీస్ స్టేషన్లో భద్రపరచబడ్డాయి ప్రతి పరీక్షా కేంద్రంలో 144 సెక్షన్ అమల్లో ఉందని చెప్పారు. పిల్లలకి ఇబ్బంది లేకుండా ఉండటం కోసం వైద్య సిబ్బంది కేంద్రం వద్ద సిద్ధంగా ఉంచమన్నారు. పరీక్షలు సోమవారం నుండి రోజు విడిచి రోజు జరుగుతాయని ఆ సమయంలో పిల్లలు సెలవు రోజుల్లో చక్కగా మరుసటి పరీక్షకు సిద్ధమవడానికి వీలుగా ఈ టైం టేబుల్ ఇవ్వడం జరిగిందని చెప్పారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చక్కగా పిల్లల్ని ప్రోత్సహించి సమయాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఆదివారం ఎంఈఓ నరేష్ , నూకరాజు ఇరువురు కలసి పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. వారితోపాటు హెచ్ఎం సుందర్రావు ఉన్నారు.

## మహిళలకు ఉచిత గర్భాశయ రొమ్ము క్యాన్సర్ పైన అవగాహన



(నక్కపల్లి, ప్రభాతవార్త) మండలంలోని వేంపాడు వికాస తరంగిణి ఆధ్వర్యంలో మహిళ ఆరోగ్య వికాస్ పై మెడికల్ క్యాంపు మండలంలో జానకయ్యపేట గ్రామంలో వికాస తరంగిణి సభ్యులు చిక్కాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు ఉచిత గర్భాశయ రొమ్ము క్యాన్సర్ పరీక్షలు అవగాహన శిబిరం నిర్వహించారు. చిక్కాల శ్రీనివాస్ మాట్లాడుతూ వివాహం అయిన ప్రతి మహిళ ఏడాదికి ఒకసారి గర్భాశయ రొమ్ము క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. గృహిణి బాగుంటే గృహం బాగుంటుందని, తద్వారా సమాజం కూడా బాగుంటుందని అన్నారు. ఇప్పటివరకు 1440 వైద్య శిబిరాలు జరిగినట్లు తెలిపారు. మహిళా వైద్యులచే ప్రపంచ ఆరోగ్య సంస్థ ధ్రువీకరించిన వీఐఏ పరీక్షలు పరీక్షలు చేయించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు సమస్య ఎక్కువగా ఉన్నవారికి తదుపరి పరీక్షలు కు పంపనున్నట్లు తెలిపారు. రొమ్ముకు సంబంధించిన పరీక్షలు స్వయంగా చేసుకొని విధానాన్ని మహిళలకు అవగాహన కల్పిస్తున్నట్లు వైద్యురాలు గూటూరు తేజ తెలిపారు తెలిపారు. ఈ మేరకు డాక్టర్ గుటూరు తేజ ఆధ్వర్యంలో మహిళలకు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైజాగ్ ఆరోగ్య వికాస్ సభ్యులు కుసుమకుమారి, పద్మజ, హైమ, సుజాత, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపమాక వెంకన్న దర్శించుకున్న చీరాల ఎమ్మెల్యే "మద్దులూరి"



(నక్కపల్లి, ప్రభాతవార్త) మండలంలోని ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణోత్సవంలో భాగంగా ఆదివారం చీరాలకు చెందిన ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు గోత్రనామాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన ఆయనకు దేవస్థానం మాజీ చైర్మన్ సి హెచ్ ఆర్ ఎస్ ఎన్ రాజు (పెంకుల రాజు )స్వాగతం పలికారు. ఆయనతోపాటు ఆర్యవైశ్య సంఘం పెద్దలు సత్తికొండ ఉన్నారు.

## ఘనంగా శ్రీ పడమటమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం



కసింకోట, మార్చి 16, ప్రభాతవార్త మేజర్ పంచాయతీ కసిం కోటలో కస్పా విధి పొలాల్లో వెలసియున్న శ్రీ పడమటమ్మ తీర్థ మహోత్సవం ఆదివారం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని ప్రత్యేక అలంకరణ చేశారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బాల గోవింద సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ వీధి గోపికృష్ణ, కాండ్రేగుల సతీష్, బొడ్డేడ బాలాజీ, సన్యాసిరావు తదితరులు పాల్గొని శ్రీ పడ మటమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపి తీర్థ ప్రసాదాల స్వీకరించారు. అనంతరం మధ్యాహ్నం ఎడ్లబండ్ల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## ఉచిత ఐ క్యాంపు సద్విని చేసుకున్న వృద్ధులు...



అగనంపూడి ప్రభాతవార్త. అగనంపూడి బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో ఉచిత ఐ క్యాంపు ను నిర్వహించారు, ఈ కార్యక్రమాన్ని దువ్వాడ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమైన విషయం అన్నారు. బ్రహ్మకుమారి సంస్థ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని కొనియాడారు. అనేకమంది ప్రజలు ఈ యొక్క కార్యక్రమం పాల్గొని ఐ చెకప్ చేయించుకున్నారు.. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి ప్రతినిధులు మమత, అరుణ, త్రివేణి, రామకోటి, బలిరెడ్డి సత్యనారాయణ, సుశీల గజేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### ఎంఈఓ సత్యనారాయణ

గొలుగొండ మార్చి 16, ప్రభాతవార్త ఈ నెల 17 నుంచి నిర్వహించనున్న పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ తెలిపారు. మండలంలో మూడు పరీక్ష కేంద్రాల ద్వారా 577 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని అన్నారు. గురుకుల పాఠశాల, చీడిగుమ్మల, ఎల్ పురం హై స్కూల్ ఈ మూడు పరీక్ష కేంద్రాల ద్వారా ఈ నెల 17 నుంచి ఏప్రిల్ ఒకటి వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్షా సమయంలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పూర్తిస్థాయిలో బెంచీలు ఏర్పాటు, ఫ్యాన్లు, తాగునీరు సౌకర్యం అందుబాటులో ఉంచామన్నారు. అలాగే అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉందని ఇందుకోసం ఇప్పటికే పోలీస్ శాఖకు బందోబస్తు కోసం కోరమన్నారు. విద్యార్థులంతా ప్రశాంతంగా పరీక్షల్లో పాల్గొని ఇటువంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు రాయాలని అన్నారు. అలాగే పరీక్ష కేంద్రాల వద్ద అత్యవసర వైద్య సేవలు కూడా అందుబాటులో ఉంటాయన్నారు.

# మత్స్యకారులలో ఆనందం.!



(నక్కపల్లి ,ప్రభాతవార్త) పాయకరావుపేట నియోజకవర్గం ఎస్. రాయవరం మండలం ఇంచార్జ్ ఎంపీపీగా మత్స్యకారుడైన చోడుపల్లి అప్పన్నకు అవకాశం రావడంతో మత్స్యకార యువకుల్లో ఆనందం వెలివేరిసింది. ఊహించిన విధంగా మత్స్యకారుడైన అప్పన్నకి పదవి రావడం ఎంతో సంతోషంగా ఉందని పలువురు యువకులు ఆనందం వ్యక్తం చేశారు. వ్యక్తిగత కారణాలు వలన ప్రస్తుతం ఎంపీపీగా ఉన్న లోవ లక్ష్మి రాజీనామా చేసిన విషయం తెలిసినదే.! ఆయన పదవి పట్ల మత్స్యకార యువకులు గోసల అశోక్ ఎరుపల్లి అప్పలరాజు, చౌడుపల్లి గోవిందు తదితరులు కేక్ కట్ చేసి సంతోష వ్యక్తం చేశారు. వారితోపాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సింహాద్రి పర్సన్ వ్యక్తం చేశారు.

## ఆలయ నిర్మాణానికి దాతల సహకారం.. సత్కారం





(నక్కపల్లి, ప్రభాతవార్త) నక్కపల్లి పట్టణంలోని అత్యంత ప్రతిష్టాత్మంగా నిర్మించిన శ్రీ కోదండ రాముని ఆలయ నిర్మాణానికి పలువురు దాతలు ముందుకు వచ్చారు. అందులో భాగంగా నక్కపల్లికి చెందిన వానపల్లి త్రిమూర్తులు (బుజ్జి), 25000 వేలు నున్న హరిబాబు కుమారుడు సుధీర్ 40000 వేలు అందజేశారు. పూజా కార్యక్రమాలు అనంతరం ముందుకొచ్చిన వారిని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.

## ఆ ..జన సైనికుడుకు జనసైనికులు జేజేలు



( నక్కపల్లి, ప్రభాతవార్త) ఆయన జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాలంటీర్ కమిటీ బాధ్యులు ప్రస్తుతం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ అయినప్పటికీ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కోసం ..పార్టీ బలోపేతం కోసం... ఒక సామాన్య కార్యకర్తగా ఆయన చొరవ చూపి సభ విజయవంతం కోసం నడుము కట్టిన కార్యక్రమం జనసైనికుల్లో ఎనలేని సంతోషం నింపింది.! ఆ.. జన సైనికుడు కు జనసైనికులు జేజేలు పలికారు. ఆ జనసైనికుడు ఎవరు కాదు బోడపాటి శివ దత్తు. రెండు రోజుల క్రితం పిఠాపురంలో జరిగిన జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం లో పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ,సభ నిర్వాహకులు రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ సూచనల మేరకు మొదటి నుండి చివరి వరకు సభ విజయవంతం కోసం అప్పచెప్పిన బాధ్యతలు కనుగొనంగా ఆ.. బోడపాటి శివ దత్తు నడుంబిగించారు. ఎక్కడ తగ్గకుండా సభకు హాజరైన జనసైనికులకు ఏది కొరత లేకుండా అప్ప చెప్పిన బాధ్యత ప్రకారం అది నిర్వర్తిస్తూ శభాష్ అనిపించుకున్నారు. జనసేన పార్టీ కోసం పవన్ కళ్యాణ్ కోసం ఎటువంటి కార్యక్రమానికైనా సిద్ధమేనని స్థానిక విలేకరులకు బోడపాటి శివ దత్తు తెలిపారు.

## సోమవారం జివిఎంసిలో

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి.

### జివిఎంసి ఇన్చార్జి కమిషనర్ ఎమ్ ఎన్ హరేంధిర ప్రసాద్



విశాఖపట్నం, మార్చి 16, ప్రభాత వార్త : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోను, అన్ని జోనల్ కార్యాలయాలలోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" 2025 మార్చి 17వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడునని నగర మేయరు గొలగాని హరి వెంకటకుమారి,జివిఎంసి ఇన్చార్జి కమిషనర్ ఎమ్ ఎన్ హరేంధిర ప్రసాద్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు. నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, మొక్కల విభాగం, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై నగర ప్రజలు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు వారు తెలియచేశారు.

## అద్దె గదుల్లో అసాంఘిక కార్యకలాపాలు జరిగితే కఠిన చర్యలు



ఆనందపురం, మార్చి16, ప్రభాతవార్త: అద్దె గదులు ముసుగులో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆనందపురం సిఐ చింతా వాసునాయుడు హెచ్చరించారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో ఆయన ఆదివారం లాడ్జి, రెస్టారెంట్ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గదులకు అద్దెకు ఇచ్చేవారు ముందుగా గుర్తింపు పొంది పోలీసులకు తెలపాలన్నారు. అద్దె కోసం వచ్చే వారి గుర్తింపు కార్డులను యజమానులు పరిశీలన కోసం భద్ర పరచాలేని చెప్పారు. కేవలం నివసించడానికే తప్ప ఇతర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే అందుకు యజమానులనే బాద్యులను చేస్తామని తెలిపారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయుడు : కలెక్టర్ బీఆర్ అంబేద్కర్



విజయనగరం, మార్చి 16 ప్రభాతవార్త ప్రతినిధి

అమరజీవి పొట్టి శ్రీరాములు భాష ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కృషి చేశారని, పొట్టి శ్రీరాములు తెలుగు వారి ఆత్మ గౌరవమని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. అమరజీవి చిరస్మ రణీయులని, ప్రతి ఒక్కరూ ఆయన చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఆదివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని అధికారికంగా జరుపుకోవడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. పొట్టి శ్రీరాములు కృషి తర్వాత ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కావడం, కర్నూలు రాజధానిగా పెట్టడం, ఆయన పేరున పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాని ఏర్పాటు చేయడం, విద్యాసంస్థలు, రోడ్లు, భవనాలు, వీధులను ఏర్పాటు చేయడం జరిగిందని, తెలుగు రాష్ట్రం ఆయన చేసినటువంటి కృషిని గుర్తించిందన్నారు. పొట్టి శ్రీరాములు కృషి వల్లనే రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి మాణిక్యం నాయుడు మాట్లాడుతూ మహాత్మాగాంధీ ఇచ్చిన ఆలోచన, మార్గదర్శకంలో, చూపించిన బాటలో నడిచిన మహాత్ముడు పొట్టి శ్రీరాములు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జె.సి శ్రీనివాస మూర్తి, కలెక్టరేట్ ఏ. ఓ దేవ్ ప్రసాద్, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# బంగ్లాలో నేడు ప్రజా దర్బార్

విజయనగరం, మార్చి 16 ప్రభాతవార్త ప్రతినిధి

టీడీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు కిమిడి నాగార్జున సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయమైన అశోక్ బంగ్లాలో అందుబాటులో ఉంటారని కార్యాలయం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తల నుంచి ఆయన వినతులు స్వీకరిస్తారని తెలిపారు.

# ఘనంగా డీవీఎల్ వార్షికోత్సవ వేడుకలు

శృంగవరపుకోట, మార్చి 16 ప్రభాతవార్త :



మండలంలోని భవానీనగర్‌లో డాక్టర్ వరలక్ష్మి పబ్లిక్‌స్కూల్లో మూడవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ అధినేత డాక్టర్ వరలక్ష్మి సూచనల మేరకు ప్రిన్సిపాల్ జానకీదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్య అతిధిగా ఐఎంఎ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం.జయచంద్ర నాయుడు పాల్గొని మాట్లాడుతూ ప్రతీ ఒక్కవిద్యార్థి చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ఇక మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని ఆయన తెలిపారు. కిల్తంపాలెం జవహర్ నవోదయ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రస్తుతం విద్యారంగంలో పెనుమార్పులు చోటుచేసుకున్నాయని అందువల్ల విద్యార్థులంతా విద్యపై ప్రత్యేకదృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్లు కొలపర్తి రాజేంద్రప్రసాద్, పాల్గొన్నారు.

# రహదారిపై దుమ్ము ధూళి ఎగరకుండా వాటరింగ్ చేయాలి



గరుగుబిల్లి, మార్చి 16 ప్రభాతవార్త

మండల పరిధిలోని పెదగుడబ గ్రామ రహదారి దుమ్ము, దూళి పరిధిలో ఎగరకుండా ఉండేలా ప్రజల సౌకర్యార్థం వాటర్ ట్యాంకర్‌తో రహదారిపై వాటరింగ్ చేస్తున్నారు. ఈ మేరకు పెదగుడబ గ్రామ సమీపంలోని క్వారీ వాహనాలు వల్ల రహదారిపై దుమ్ము ధూళి ఎగురుతుండ డంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న దృష్ట్యా వాటర్ ట్యాంకర్‌తో వాటరింగ్ చేయించడం జరుగుతుందని స్థానిక ఎస్ ఐ పి.రమేష్ నాయుడు తెలిపారు. దుమ్ము ధూళి ఎగరకుండా ప్రజల సౌకర్యార్థం వాటరింగ్ చేయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పార్టీ మరింత బలోపేతానికి కృషి చేస్తాం

గజపతినగరం, మార్చి 16 ప్రభాతవార్త :



పార్టీ అధిష్టానం తమకి అప్పగించిన బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించి, పార్టీని నియోజకవర్గంలో మరింత బలోపేతం చేస్తామని నియోజకవర్గంలో నూతనంగా నియమింపబడ్డ ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు అన్నారు. ఆదివారం మాజీ శాసనసభ్యులు బొత్స అప్పల నరసయ్యని వారి స్వగృహంలో గజపతినగరం, దత్తిరాజేరు, బొండపల్లి, గంట్యాడ, జామి మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు, రాపాక కృష్ణమూర్తి, బొద్దల చిన్నమ్నాయుడు, జాగారపు అప్పారావు, గొర్లి రవికుమార్ మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అప్పలనరసయ్యను దుశ్శాలువ, పూలమాలతో ఈ సందర్భంగా సత్కరించారు. తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయమని, నియోజకవర్గంలో పార్టీని బలమైన శక్తిగా తయారు చేసేందుకు అహర్నిశలు శ్రమిస్తామని అన్నారు.

# పాచిపెంటకు నిత్యము ఆర్టీసీ బస్సు నడపాలి..



పాచిపెంట, మార్చి 16 ప్రభాతవార్త

సాలూరు నుండి పాచి పెంటకు ఉన్న ఒక్క బస్సు ప్రతిరోజు ఆర్టీసీ అధికారులు నడపకపోవడంతో నిత్యము రాకపోకలు చేస్తున్న ప్రయాణికులు కు తీవ్ర గురవుతున్నామని పలువురు ప్రయాణకులు వాపోయారు. గతంలో సాలూరు ఆర్టీసీ డిపో నుండి తెల్లవారి ఐదు గంటల నుండి రాత్రి 10 గంటల వరకు నాలుగు బస్సులు ఆర్టీసీ అధికారులు నడిపేవారు. గత 15 సంవత్సరాల నుండి ఆ బస్సులు పూర్తిగా రద్దుచేసి ఒకటి రెండు బస్సులతో సాలూరు ఆర్టీసీ డిపో పాతిపంటకు రాకపోకలు సాగిస్తున్నారు. నాలుగు సంవత్సరాలుగా ఆ రెండు బస్సులు లో ఒకటి మాత్రమే సాలూరు పాచిపెంటకు ఉదయం రెండుసార్లు సాయంత్రం రెండుసార్లు ఆర్టీసీ బస్సును నడపడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. ఆ బస్సు కూడా విద్యార్థులు పాఠశాలలకు వెళ్లే సమయంలో మాత్రమే నడిపి ప్రతి ఆదివారం పబ్లిక్ హాలిడేల్లో బస్సును పూర్తిగా ఆర్టీసీ అధికారులు నిలిపివేయడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. డిపో పరిధిలో మారుమూల కు గ్రామాలకు ఆర్టీసీ అధికారులు బస్సు నడుపుతున్నప్పటికీ మండల కేంద్రమైన పాచిపెంటకు మాత్రము నడుపుతున్న బస్సు సమయపాలనతో పాటు సక్రమంగా నడపడం లేదని విమర్శలు ప్రయాణికుల్లో వెల్లివెత్తుతున్నాయి. సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు కలుగచేసుకుని సాలూరు పాచిపెంటకు నిత్యము కనీసం ఒక్క బస్సు ప్రయాణించే విధంగా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకుని ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ బస్సును మళ్ళీ యధావిధిగా నడపాల్సిందిగా ప్రయాణికులు కోరుతున్నారు.

# పార్వతీపురం తెలగా సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా కోలా వెంకటరావు

పార్వతీపురం, మార్చి 16 ప్రభాతవార్త



తెలగా సంక్షేమ సంఘం అధ్యక్షుడుగా కోలా వెంకటరావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆ సంఘం అధ్యక్షులు రాజనాల వాసుదేవరావు తెలిపారు. ఆదివారం ఆయన అధ్యక్ష తన జరిగిన ఈ సమావేశంలో కార్యదర్శిగా ఇనపకుర్తి రాజశేఖర్, కోశాధికారిగా తొలి రామ్మోహన్‌ను సభ్యులందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తదుపరి నిర్ణయంగా వెల్లంకి అప్పల రాజు దాసరి నర్సింగరావు గౌరవ అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగిందని, ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ కాపు కార్పొరేషన్ సహకారంతో తెలగ కులస్తులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా కృషి చేస్తామని సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.

# అమరజీవికి జయంతి నివాళులు అర్పించిన ఆర్యవైశ్యులు



గరివిడి మార్చి,16 ప్రభాతవార్త

ఆంధ్ర రాష్ట్ర ఆవిర్భావానికి ప్రాణాలు అర్పించిన పుణ్యజీవి, ధన్యజీవి, అమరజీవి పొట్టి శ్రీరాములు అని వక్తలన్నారు. అమరజీవి ప్రాణ త్యాగం మరువ లేనిదని, తెలుగు ప్రజల ఆరాధ్యదైవమని వారన్నారు. పొట్టి శ్రీరాములు 125 వ జయంతి సందర్భంగా గరివిడి వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో గల శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్య ప్రముఖులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. బాషా ప్రయుక్త రాష్ట్రాలు ఆవిర్భా వానికి ఆద్యులు అమర జీవి అని అన్నారు.. జిల్లా ఆర్యవైశ్య సంఘ జిల్లా ఉపాధ్యక్షులు వి.వి.ఎస్. ఎస్.ఎన్. గుప్తా, స్థానిక ఆర్య వైశ్య సంఘ నాయకులు అమరా సతీష్, సత్యారావు, అప్పల రాజు తదితరులు అమరజీవి కి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన జీవిత విశేషాలు వివరించారు.

# ఎలాంటి వత్తిళ్లకు లోనుకాకుండా పరీక్షలు రాయాలి



లక్కవరపుకోట, మార్చి 16 ప్రభాతవార్త :

పదవ తరగతి విద్యార్థులు ఎలాంటి ఒత్తిళ్లకు గురి కాకుండా ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతంగా పరీక్షలు రాయాలిని ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి సూచించారు. సోమవారం పదోతరగతి పరీక్షలు హాజరవుతున్న విద్యార్థినీ విద్యార్థులకు శుభాశీస్సులు తెలిపారు రాష్ట్ర వ్యాప్తంగా పదోతరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు ఒత్తిళ్లకు గురి కాకుండా ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆమె అన్నారు మీ బంగారు భవిష్యత్తుకు ఉన్నత లక్ష్యాలను చేరుకునేందుకు మొదటి అడుగు టెన్త్ పరీక్షలని ఈ తరుణంలో లక్ష్యంపైనే గురిపెట్టాలని విద్యార్థులకు సూచించారు పరీక్షల రాసి మంచి ఫలితాలు సాదించాలని అలాగే ఫలితాలు ఎలా వచ్చినా మరోసారి ప్రయత్నించాలి తప్పితే ఎటువంటి అఘాయిత్యాలకు పాల్పడవద్దని జీవితం చాలా గొప్పది ఒక మార్గం మూసుకు పోతే ఇంకో మార్గాన్ని భగవంతుడు తెరచి వుంచుతాడని ఎప్పుడూ నిరాశకు గురి కావద్దని సూచించారు, తల్లిదండ్రుల్ని వారి ప్రేమను వారి ఆశల్ని వారి కష్టాన్ని గుర్తించి ప్రతి విద్యార్థి వారి గమ్యం వైపు ప్రయాణించాలన్నారు తల్లిదండ్రులకి సంతోషం కలిగించాలే తప్ప వ్యధను కలిగించవద్దని ఆమె హితవు పలికారు.

# చురుగ్గా పి4 సర్వే

రామభద్రపురం, మార్చి 16 ప్రభాతవార్త :



మండలంలో పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ వాటర్ ఫిల్ సర్వే చురుగ్గా అవుతుందని అట్టడుగు పేదలను గుర్తించి వారిని ఆర్థికంగా బలో పతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ సర్వే నిర్వహిస్తుందని సర్వే సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి వారికి సంబంధించిన పూర్తి సమాచారం తెలుసుకుని పొందుపరుస్తున్నారు పి ఫోర్ సర్వేలో అన్ని పంచాయతీలు ఇప్పటి వరకు 80శాతం సర్వే జరిగింది ఈనెల 18వ తేదీలోగా ఈ పి4 పూర్తి చేయాలని అధికారుల లక్ష్యంగా పెట్టుకున్నారు ఈ మేరకు సోంపురం గ్రామంలో ఏఎన్ ఎం బంటు జానకి సర్వే నిర్వహించారు

# శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న థర్డ్ ఎడిషనల్ జిల్లా జడ్జి ఏ.విజయ కళ్యాణ

చీపురుపల్లి, మార్చి 16 ప్రభాతవార్త :



విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం, గ్రామం నందు వేంచేసి యున్న శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారిని విజయనగరం ఫ్యామిలీ కోర్ట్ జడ్డి థర్డ్ అడిషనల్ జిల్లా జడ్జి కె.విజయ కళ్యాణి ఆది వారం ఉదయం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో బి.శ్రీనివాసరావు ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, ఆలయ పూజారులు ఆలయ సాంప్రదాయ ప్రకారం మంగళ వాయి ద్యాలు వేదమంత్రాల నడుమ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించిన తరువాత జిల్లా జడ్జినకు శ్రీశ్రీశ్రీ అమ్మవారి చిత్రపటం బహుకరించి తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈమె వెంట స్థానిక జూనియర్ సివిల్ జడ్జ్ వై.ప్రేమలత చీపురుపల్లి న్యాయవాదులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం థర్డ్ అడిషనల్ జిల్లా జడ్జి కె.విజయ కళ్యాణి స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు జరిగిన కోర్టు రికార్డుల పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్నారు. కోర్ట్ ఇన్స్పెక్షన్ నిమిత్తం చీపురుపల్లి కోర్టుకు చేరుకున్న థర్డ్ అడిషనల్ జిల్లా జడ్జి కె.విజయ కళ్యాణి కి చీపురుపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు ఘనంగా సత్కరించారు.

# కౌముది స్కూల్‌కు స్వర్ణ పతకాలు




శృంగవరపుకోట, మార్చి 16 ప్రభాతవార్త :

ఎస్.కోట కౌముది స్కూల్ విద్యార్థులు మంచి ప్రతిభను కనబరిచి స్వర్ణ పతకాలు సాధించారు. ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలింపియాడ్ పోటీల్లో స్కూల్ తరపున మొత్తం 70మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో ఇంటర్నే షనల్ స్థాయిలో ఐదుగురు అలాగే జిల్లా స్థాయిలో 21 మంది స్వర్ణ పధకాలు సాధించారు. ఈసందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ శాంతి మహంతి మాట్లాడుతూ ఇలాంటి పధకాలు ఇంకా సాధించాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులను ఆమె అభినందించారు. అలాగే పధకాలను సాధించిన విద్యార్థులను కూడా వారి తల్లిదండ్రులు అభినందించారు.

# పొట్టి శ్రీరాములు జయంతి



గజపతినగరం, మార్చి 16 ప్రభాతవార్త :

అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతోత్సవం స్థానిక కాలేజ్ గ్రౌండ్లో స్ఫూర్తి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యం లో ఆదివారం ఘనంగా జరిగింది. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూల మాలలతో ఘనంగా నివాళులర్పిం చారు. స్ఫూర్తి వాకర్స్ క్లబ్ అధ్యక్షులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు డాక్టర్ బొంతల కోటి శంక రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రధానవక్త మానాపురం సత్యారావు, విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి ఎం.గంగరాజు పాల్గొని మాట్లాడుతూ ఆంధ్రుల ఆత్మ అభిమానము, ఆంధ్రుల గౌరవాన్ని కాపాడటానికి పొట్టి శ్రీరాములు చేసిన కృషి స్ఫూర్తిదాయకమన్నారు. ఆంధ్రరాష్ట్ర సాధన కోసం 58 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేపట్టి ప్రాణాలు అర్పించిన మహనీయుడు అన్నారు. ఆర్యవైశ్య మండల అధ్యక్షులు ఆరిశెట్టి రమేష్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పొట్టా రామా రావు, వరదా అప్పలరాజు, ఏడుకొండలు స్ఫూర్తి వాకర్స్ క్లబ్ ఉపాధ్యక్షులు మానాపురం సుధాకర్, దామోదర రావు, ప్రధాన కార్యదర్శి బివికే శేఖర్, సాయి సురేష్, అప్పారావు, అప్పలరాజు, పాల్గొన్నారు.

# ఘనంగా మజ్జి గౌరమ్మ భద్రకాళి జాతర

దత్తిరాజేరు, మార్చి 16 ప్రభాతవార్త :

దత్తిరాజేరు మండలంలోని పెదమానాపురం సంతోట వద్ద శ్రీ మజ్జి గౌరమ్మ భద్రకాళి 20వ జాతర మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు ఆలయ. పురోహితులు రాపాక వెంకటరమణ శర్మ శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో ఆలయ నిర్వాహకులు జడ్పిటీసి సభ్యురాలు రౌతు రాజేశ్వరి రౌతు జగదీష్ నాయుడు, కుటుంబ సభ్యులు భక్తులకు గోత్రనామాలు చదివి అభిషేకాలు చేశారు చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చిన భక్తులు తెల్లవారి జాము నుండి క్యూలో నిలబడి అమ్మవారికి కోలు గొర్రెలు చీరలు చూపి మొక్కులు తీర్చుకున్నారు తదుపరి స్వామి వారి తీర్థ ప్రసాదం స్వీకరించారు కోరిన కోర్కెలు తీర్చే తల్లిఅని భక్తులకు నమ్మకం



## విజయనగరం పార్వతీపురం మన్యం వార్త

25 Glorious years

# ఇష్టంతో కష్టపడి చదివితే విజయం తధ్యం కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జేసి.రాజు



రామభద్రపురం, మార్చి 16, ప్రభాతవార్త :

విద్యార్థి దశలో ఇష్టంతో కష్టపడి చదవడం అలవాటు చేసుకుంటే విజయం మీదే అవుతుందని కారుణ్య ఫౌండేషన్ ఛైర్మన్ జే సి.రాజా విద్యార్థులకు సూచించారు. ఆదివారం రామభద్రపురం మండలం బూసాయవలస కస్తూరిబా పాఠశాలలో కారుణ్య పౌండేషన్ సహకారంతో పరీక్షలకు హాజరయ్యే పదో తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్లు పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా జే సి. రాజు మాట్లాడుతూ సమాజాభివృద్ధికి బాలికల విద్యే కీలకమన్నారు. ప్రతికూల పరిస్థితులు ఏర్పడినా ధైర్యంతో పట్టుదలతో నిర్దేశించుకున్న లక్ష్యాన్ని ప్రతీ బాలిక చేరుకోవాలన్నారు. బాలికలను, మహిళలను సమాజంలో ధైర్యంగా, నిర్భయంగా, ఆర్థికంగా నిలబడగలిగేలా చేయగలిగే ఆయుధం ఒక్క విద్యేనని అన్నారు. 10వ తరగతి విద్యార్థులు పరీక్షలంటే భయాన్ని తీసేయాలని, ఆత్మ స్థైర్యంతో పరీక్షలు రాసి విజయం సాధించాలన్నారు. ఈ ప్రపంచంలో వ్యక్తిని విజయతీరాలవైపు నడిపించే ఒక ఒక కారకం కష్టపడడం అని అన్నారు. కష్టాన్ని నమ్ముకుంటే విజయం తథ్యమన్నారు. సెల్ఫ్లకు దూరంగా ఉండాలన్నారు. తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవిం చాలన్నారు. చెడు స్నేహాలకు, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ మంచి విలువులతో ఉంటూ జీవితంలో అభివృద్ధి సాధించాలన్నారు. అనంతరం 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే 40 మంది విద్యార్థులకు అవసరమైన పరీక్షా కిట్లను జేసి. రాజు చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో అమ్మ సేవా సంఘం అధ్యక్షులు శేఖర్, తెలుగు సీఆర్డీ దమయంతి, బం డారు తిరుమలరావు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఇల వేల్పు ఆశీస్సులు అందరికీ ఉండాలి : ఎమ్మెల్యే కళా వెంకటరావు

చీపురుపల్లి, మార్చి 16 ప్రభాతవార్త :



ఉత్తరాంధ్ర కల్పవల్లి చీపురుపల్లి శ్రీ శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి తల్లి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరికీ ఉండాలని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు అన్నారు. ఆదివారం సాయంత్రం చీపురుపల్లి లోని శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని ఆయన సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ అమ్మవారి ఆశీస్సులతో ఉండాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు ఆలయ ఈవో శ్రీనివాసరావు కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం వేద ఆశీర్వచనాలిచ్చి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు కామ నాయుడు, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, చీపురుపల్లి నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు ముల్లు రమణ, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి విసిన గిరి శ్రీనివాసరావు, గరివిడి మండలం నాయకులు పైల బలరాం, ఆరిపాక సురేష్, మహిళా ప్రతినిధులు ఆరతి సాహూ, సబ్బి సోనియా, తదితరులు పాల్గొన్నారు.



# పందెం రాయుళ్ళు అరెస్టు

లక్కవరపుకోట, మార్చి 16, ప్రభాతవార్త :

మండలములోని గొల్జాం గ్రామ శివార్లలో గొర్రిపోతు పందాలు నిర్వహిస్తున్న వారిపై ఎల్.కోట ఎస్సై నవీన్ పడాల్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ఆదివారం దాడి చేసి, 11మందిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి రెండు గొర్రె పోతులు, రెండు బైకులు, 8 మొబైల్స్ ఫోన్స్ 2, రూ.4,430ల నగదు సీజ్ చేసి, కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతు జూదం పందాలు ఇతర అసాంగిక కార్యకలాపాలు నిర్వహిస్తే కేసులు తప్పవన్నారు పందాలు జూదం అడి ఉరకనే డబ్బులు సంపాదించాలి అనే దురాశతో ఎంతో మంది వారి డబ్బును ఆస్తుల్ని పోగొట్టుకుని వీదిన పడుతున్నారని అప్పులు పాలు అయి ఆత్మహత్యలు చేసుకోవడమో దొంగతనాలు వంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారని కనుక బెట్టింగ్ జూదం పందాల జోలికి పోవద్దని ప్రజలకు సూచించారు.

# ఘనంగా పొట్టి శ్రీరాముల జయంతి

లక్కవరపుకోట, మార్చి 16, ప్రభాతవార్త



అమర జీవి అంధ్ర రాష్ట్రము కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాముల 124 వ జయంతిని జమ్మదేవిపేట మహాత్మా జ్యోతి బాపూలే బి సి బాలికల పాఠశాలలో ప్రిన్సిపాల్ యూ విజయకుమార్ ఆధ్వర్యములో ఘనంగా నిర్వహించి ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా బాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటుకు ముఖ్యంగా మొదటి బాషా ప్రయుక్త రాష్ట్రముగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడ దానికి పొట్టి శ్రీరాములు మద్రాస్ నగరంలో 48 రోజులు పాటు ఆమరణ నిరాహార దీక్ష ద్వారా తన ప్రాణాలను త్యాగం చేయడమే ప్రధాన కారణనంగా ప్రిన్సిపాల్ పేర్కొన్నారు తెలుగు వారిని తెలుగు భాషని తమిళులు తక్కువ చేసి చూడటం అప్పుడు తమిళనాడు లో మనం కలిసి ఉండటం పొట్టి శ్రీరాములుకు నచ్చలేదు తెలుగు భాష మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రం ఇవ్వాలని అయన చేసిన నిరాహార దీక్ష ఫలితమే నేటి మన ఆంధ్ర ప్రదేశ్ అని అటువంటి త్యాగధనుడు పొట్టి శ్రీరాముల త్యాగాన్ని మన తెలుగు వారు ఎప్పటికి మర్చిపోరాదు అన్నారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయినులు విద్యార్థినీలు పాల్గొన్నారు

# యథేచ్ఛగా టేకు రవాణా

## నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు



లక్కవరపుకోట, మార్చి 16 ప్రభాతవార్త

మండలములో నిత్యం ఎదో ఒక చోట టేకు ఇతర విలువైన కలప రవాణా యథేచ్ఛగా జరుగుతున్నా ఇటు స్థానిక రెవిన్యూ అధికారులు గాని అటు ఫారెస్ట్ అధికారులు గాని నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తు న్నారని విమర్శలు వినిపిస్తున్నాయి అక్రమ కలప రవాణాపై కఠిన ఆంక్షలు అపరాధరుసుములు వున్నా వాటిని అమలు చేయడంలో అధికారులు విఫలం అవుతున్నారనేది జగమెరిగిన సత్యం. ప్రధానంగా టేకు చెట్టు నరకాలంటే రెవిన్యూ అధికారులు కటింగ్ ఆర్డర్ ఇవ్వాలి ఆ కాపీ తోనే సా మిల్లులకు లేదా ఇతర అమ్మకాలకి ప్రభుత్వానికి కొంత సొమ్ము చెల్లించి తరలించాలి మండలములో సోంపురము మల్లివీడు గోల్డ్‌స్టార్ కొత్యాడలలో ఈ కర్రలు కోసే మిల్లులు వున్నాయి ఇక్కడ ఎప్పుడు చూసిన అధిక మొత్తంలో కలప ఉంటుంది అయినా ఫారెస్ట్ డిఆర్ఓ బీట్ అధికారులు గార్డ్‌లు తనిఖీలు నిర్వహించడం లేదు ఒక వేళ తనిఖీ చేసినా మిల్లు యజమానులతో లాలూచి పడి కేసులు నమోదు చేయడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై వుంది ఇలా ఇష్టం వచ్చినట్లు చెట్లను నరికేస్తున్న అధికారులు పట్టించుకోక పోవడం వలన పర్యావరణ పరిరక్షణ దెబ్బతింటుంది లక్షల విలువ చేసే కలపను ప్రభుత్వానికి ఎటువంటి చలానాలు కట్టకుండా తరలించడం పై ఇప్పటికైనా అధికాలు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

# పది పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

రేగిడి, మార్చి 16 ప్రభాతవార్త



మండలంలోని రేగిడి, అంబాడ వెంకటా పురం, సంకిలి, లక్ష్మీపురం హైస్కూళ్లలో సోమవారం నుంచి నిర్వహించనున్న పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని స్థానిక మండల విద్యాశాఖ అధికారి ఎం.వరప్రసాద రావు తెలిపారు. ఈ మేరకు ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ రేగిడిలో 142 అంబాడ వెంకటాపురంలో 185 సంకిలిలో 103, లక్ష్మీపురంలో 104 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఆయా పాఠశాలల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

# స్వయంకృషితో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

కోటబొమ్మాళి, మార్చి 16 ప్రభాతవార్త

ప్రతి విద్యార్థి స్వయంకృషితో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. కోటబొమ్మాళికి చెందిన లాడి అలీషా ఫిజియోథెరపి పీజీ విద్యలో ప్రథమస్థానం సాధించి బంగారు పతకం సాధించారు. ఆమెను ఆదివారం నిమ్మాడ తన క్యాంపు కార్యాలయంలో మంత్రి అచ్చెన్నాయుడు అభినందించారు. అలీషా రాజస్థాన్‌లో జీఈఈఎం కళాశాలలో మాస్టర్ డిగ్రీలో ఫిజియోథెరపి చదివి ప్రథమ స్థానం సాధించారు. ఆమెతో పాటు ఆయె మిత్రురాలు రమ్య కూడా మూడవ స్థానం సాధించారు. వీరిరువురు ఆదివారం ఉదయం మంత్రి అచ్చెన్నాయుడును సాధారణంగా కలిశారు. అలీషా మంత్రి అచ్చెన్నాయుడు పొలిటికల్ పీఏ లాడి శ్రీనివాసరావు కుమార్తె కావడంతో మంత్రి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. మీకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా నన్ను సంప్రదించాలని మంత్రి తెలిపారు.

# ఇంటర్‌స్టేట్ డిఫెన్స్ కరాటేలో సుశీల్ తరంగ్‌కు బంగారు పతకం

కోటబొమ్మాళి, మార్చి 16 ప్రభాతవార్త

ఇటీవల విశాఖపట్నంలో జరిగిన ఇంటర్‌స్టేట్ డిఫెన్స్ కరాటే చాంపియన్‌షిప్ 10వ తరగతి విభాగంలో మండలం విశ్వనాథపురం గ్రామానికి చెందిన గొండు సుశీల్ తరంగ్ బంగారు పతకం గెలుచుకున్నారు. అలాగే నరసన్నపేట సెవిట్ క్లారిట్ పాఠశాలలో జరిగిన బెల్ట్ గేడిరగ్ టెస్ట్ నందు ఆరెంజ్ బెల్టుతో పాటు ఓవర్ ఆల్ చాంపియన్‌షిప్ గెలుచుకున్నారని చీఫ్ ఇన్‌స్టిట్యూటర్ గౌతమ్ కుమార్ ఆదివారం తెలిపారు. విక్టరీపోటో ఖాన్ కరాటే అసోసియేషన్ చీఫ్ మల్లిఖార్జునరావు, స్కూల్ ప్రిన్సిపాల్ బాలాకుమార్ ట్రోఫీ, బంగారు పతకంతో సుశీల్ తరంగ్‌ను సత్కరించారు.

# భిలాయిలో అమరజీవికి ఘన నివాళి

సోంపేట, మార్చి 16 ప్రభాతవార్త



ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం 58 రోజులు నిరాహారదీక్ష చేసి తన ప్రాణాలను బలిదానం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగుజాతికి చిరస్మరణీయుడని ఆయన త్యాగం మరువరానిదని భిలాయి తెలుగు సమాజ్ అధ్యక్షుడు బి.జోగారావు కొనియాడారు. ఆదివారం అమరజీవి పొట్టి శ్రీరాములు 124వ జయంతి సందర్భంగా భిలాయి నగర్ కేంప్1 పొట్టి శ్రీరాములు చౌక్‌లో ఉన్న ఆయన విగ్రహంకు పూలమాలలు వేసి దీపారాధన చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భిలాయి తెలుగు సమాజ్ ప్రధాన కార్యదర్శి వై.భాస్కరరావు, కోశాధికారి పి.మురారి, కన్వీనర్ ఎం.బాబూరావు, భిలాయి మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ జె.కూర్మారావు, జి.శంకరరావు, బి.అప్పారావు, ఎం.ఈశ్వరరావు, ఎం.ధర్మారావు, ఎ.హేమరాజు, కె.అప్పలస్వామి, ఎస్.లక్ష్మినారాయణ, ఎం.కూర్మారావు, ఎన్.కృష్ణారావు, జి.శంకర రావు, కె.శివ, కె.దిలీప్, ఎం.కృష్ణ, తదితరులు అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అమరజీవి అమర్ రహే! నినాదాలతో హోరెత్తించారు.

# అవధానుల చెరువు నుంచి అక్రమంగా మట్టి తరలింపు..?

ఆముదాలవలస, మార్చి 16, ప్రభాతవార్త



సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురం, పాలవలస గ్రామాల మధ్య ఉన్న అవధానుల చెరువు నుంచి మట్టి తవ్వకాలు అక్రమంగా జరుగుతున్నాయని సమీప గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. శ్రీకాకుళం మండలం పొన్నాం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి గూడెం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఈ దందాను నడుపుతున్నట్లు చెబుతున్నారు. చెరువులో మట్టితవ్వకాలు చేపట్టాలంటే ప్రభుత్వం ఉంచి అనుమతులు తీసుకుని తగిన పన్నులు చెల్లించి పనులు జరపాలి. అలా కాకుండా పగలు, రాత్రి అనే తేడాలు లేకుండా ఇష్టారాజ్యంగా జేసీబీలతో తవ్వకాలు చేపట్టి పొలాలను నాశనం చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. మట్టి, గ్రావెల్, కంకర, మెటల్ వంటివి రవాణా చేయాలంటే ప్రస్తుత ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఓ ప్రైవేటు ఏజెన్సీకి తగిన పన్నులు చెల్లించి రవాణా చేయాలి. అలాగే కాకుండా ఇష్టారాజ్యంగా రవాణా చేస్తే తగిన అపరాధ రుసుం విధిస్తారు. ఈ నిబంధనలను పట్టించుకోని మట్టి దందాదారులు తనదైన శైలిలో కొత్త దందాకు తెర లేపారు. పాలవలస నుంచి లారీల ద్వారా మట్టిని తరలిస్తున్న క్రమంలో ఆముదాలవలస మండలం మునగవలస జంక్షన్ వద్ద ఒక ఏజెన్సీకి చెందిన సిబ్బంది లారీలు నిలుపుదల చేసి పన్నులు విధించి రశీదులు ఇస్తున్నారు. ఈ పన్ను నుంచి తప్పించుకునేందుకు సదరు వ్యక్తి ఏజెన్సీ సిబ్బందికి కొంత మొత్తం అడ్డదారిలో సమర్పించి రాత్రి వేళ మట్టిని యధేచ్చగా తరలిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. రాత్రి సమయాల్లో రెవెన్యూ, పోలీస్‌శాఖలు రైతుల నుంచి ఎటువంటి ఇబ్బందులు ఉండవని తెలుసుకుని అర్ధరాత్రి తన దందాను కొనిసాగిస్తున్నారు. చెరువు మట్టిని ఇటుకబట్టీల కోసం వాడుతున్నందున మంచి డిమాండ్ ఉంది. దీనిని ఆసరాగా తీసుకుని అక్రమ మార్గంలో మట్టిని రాత్రి సమయాల్లో తరలించుకుపోయి అక్కడ వ్యాపారులకు అధిక లాభార్జనకు అమ్ముతున్నారు. ఈ దందా గత వారం రోజుల నుంచి జరుగుతున్నా పట్టించుకునే నాథుడు లేకపోవడంతో రైతులు మండి పడుతున్నారు. రాత్రి సమయంలో పెద్దపెద్ద శబ్ధాలతో మట్టిని లారీల్లో తరలించడం వల్ల ఆయా గ్రామ ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఇక్కడ జరుగుతున్న మట్టి దందాలు అరికట్టాలని పరిసర ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణపై సమావేశం

ఆముదాలవలస, మార్చి 16 ప్రభాతవార్త



ఆముదాలవలస కాలేజ్ గ్రౌండ్‌లో ఏప్రిల్ నెల నుంచి జరగబోయే పీస్‌బాల్ టోర్నమెంట్ గురించి సిఎంసిసి ఆర్గనైజర్ తమ్మినేని విద్యాసాగర్ ఆధ్వర్యంలో క్రీడాకారులతో ఆదివారం క్రికెట్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. సీనియర్, జూనియర్ క్రికెటర్స్‌తో కలిసి పీస్‌బాల్ టోర్నమెంట్ గురించి చర్చించారు. ఈ క్రీడలు సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు. పట్టణంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న టోర్నమెంట్‌లో అన్ని జట్లు పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో సీనియర్ క్రికెటర్లు ఈశ్వరరావు, గంధం వేణుగోపాలరావు, రాధాకృష్ణ, బిట్టు, అనిల్, కౌశిక్, శ్రీనివాస్, కాట్ర సుధాకర్ పాల్గొన్నారు.

# అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు

## వ్యవసాయశాఖామంత్రి అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, మార్చి 16 ప్రభాతవార్త



అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆదివారం నిమ్మాడ తన క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. టెక్కలి నియోజకవర్గంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి తమ సమస్యలు మంత్రికి విన్నవించుకోగా సంబంధిత అధికారులతో మాట్లాడి వీలున్నంత త్వరగా ప్రజలకు మేలు చేసే విధంగా సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విధులలో అలసత్వం లేకుండా విధులు నిర్వహించాలని సూచించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ప్రధానంగా నూతన నివాసాలు, పింఛన్లు, ఉపాధి అవకాశాలు, రహదారులు మంజూరు చేయాలని ప్రజలు కోరారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాలు కల్పించేందుకు అవసరమైన నిధులు ఉన్నాయని, ఇప్పటికే నిధులు మంజూరు చేయడం జరిగిందని ఇచ్చిన సమయంలో పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. నూతన పనులు కోసం ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, నాలుగు మండలాలకు చెందిన అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలకు బానిస కావద్దు : ఎస్సై

సంతబొమ్మాళి, మార్చి 17, ప్రభాతవార్త



మాదక ద్రవ్యాలకు బానిస కావద్దు మీ జీవితాలను బలి చేసుకోవద్దని సంత బొమ్మాళి ఎస్సై సింహాచలం అన్నారు. మండలంలోని మరువాడ పంచాయతీలో ఆదివారం సాయంత్రం సంకల్పం కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాలు వినియోగం, సైబర్ నేరాలు పట్ల ఎస్సై ప్రజలకు అవగాహన కల్పించారు. స్థానిక సర్పంచ్ ప్రతినిధి సూరాడ దాసురాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్సై మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వైపు వెళితే జీవితాలు నాశనం అవుతాయని అన్నారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని మీ బంగారు భవిష్యత్ బాగు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం పెరుగుతున్న సాంకేతికను వినియోగించుకుని కొంత మంది సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. దీని పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పోలీసులు పాల్గొన్నారు.

# అటవీ ఉత్పత్తులను జీసీసీ కొనుగోలు చేయాలి

సీతంపేట, మార్చి 16 ప్రభాతవార్త



సీతంపేటలో ప్రతి వారం జరిగే వారపు సంతను ఐటీడీఏ పీఓ సి.యశ్వంత్ కుమార్‌రెడ్డి ఆదివారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా అటవీ ఉత్పత్తులైన కొండ చీపుర్లు అమ్మకాలు యొక్క రేట్లును గిరిజనుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అటవీ ఉత్పత్తులను జీసీసీ కొనుగోలు చేయాలని జీసీసీ మేనేజర్లును పీఓ ఆదేశించారు. గిరిజన ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించుటకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా పీఓ అన్నారు. ఈ కార్యక్రమంలో జీసీసీ మేనేజర్లు దాసరి కృష్ణ, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# స్మశానవాటిక వద్ద ముఖద్వార ఆర్చి నిర్మాణానికి భూమిపూజ

కొత్తూరు, మార్చి 16 ప్రభాతవార్త



కొత్తూరు మండలం పారాపురం గ్రామానికి చెందిన పారాపురం క్రికెట్ వారియర్స్ గ్రామంలోని స్మశాన వాటిక వద్ద తమ సొంత నిధులతో ఆర్చి నిర్మాణానికి నాంది పలికారు. ఈ మేరకు క్రికెట్ వారియర్స్ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామ సర్పంచ్ కుంచాల రత్నం, జిల్లా గ్రంథాలయ మాజీ అధ్యక్షులు తోట నందకుమార్, గ్రామపెద్దలు తోట కిరణ్‌కుమార్, బసవ రాంబాబు, మాజీ సర్పంచ్ గర్భాక రామా రావు, సాయి, ఎంపీటీసీ వనుము లక్ష్మీనారాయణ సాయి, కుంచాల చిన్నారావుల చేతుల మీదుగా భూమి పూజ గావించారు. స్మశానవాటిక వద్ద ఆర్చిల నిర్మాణానికి అయ్యే ఖర్చు అంతా క్రికెట్ వారియర్స్ భరిస్తుందని అధ్యక్షులు గుడిమెట్ల సురేష్‌కుమార్, సభ్యులు కోనారి శ్యామలరావు, చిక్కాల వలస ఉదయ్‌కుమార్, కప్ప ప్రభాకర్, బుడ్డ చక్రధర్ స్థానిక విలేకర్లకు తెలిపారు. భూమిపూజ అనంతరం నిర్మాణ పనులు నిరాటంకంగా కొనసాగుతాయని క్రికెట్ వారియర్స్ పేర్కొంది. గ్రామంలోని క్రికెట్ వారియర్స్ ఇది వరకు ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టిందని గ్రామపెద్దలు కొనియాడారు. సామాజిక కార్యక్రమాల్లో తమ సత్తా చాటుతూ పలువురికి ఆదర్శంగా నిలవడం పట్ల గ్రామ పెద్దలతో సహా యువత మహిళలు నుంచి పారాపురం క్రికెట్ వారియర్స్ సభ్యులకు సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామపెద్దలతో సహా పారాపురం క్రికెట్ వారియర్స్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

# పది పరీక్ష కేంద్రాల వద్ద మౌలిక వసతులు ఏర్పాట్లు తప్పనిసరి

## విద్యాశాఖ అధికారులను ఆదేశించిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, మార్చి 16 ప్రభాతవార్త



ఈ నెల 17 నుంచి 31 వరకు జిల్లాలో జరగనున్న పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థినీ విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని విద్యాశాఖ అధికారులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదివారం ఆదేశించారు. ప్రధానంగా తాగునీరు, విద్యుత్ సౌకర్యం, విద్యార్థులు పరీక్షలు రాసేందుకు వీలుగా బెంచీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యార్థిని విద్యార్థులు అసౌకర్యాలకు తావు లేకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని ఎక్కడ ఇబ్బందులు పడకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. కేంద్రం వద్ద వైద్య బృందాలు ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స అందించే విధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అలాగే సోమవారం నుంచి 10వ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్న సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఎలాంటి ఒత్తిళ్లకు గురి కాకుండా ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతంగా పరీక్షలు రాయాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అభిలాషించారు. బంగారు భవిష్యత్తుకు ఉన్నత లక్ష్యాలను చేరుకునేందుకు మరో అడుగు వేస్తున్న తరుణంలో లక్ష్యంపైనే గురి పెట్టాలని విద్యార్థులకు సూచించారు.

# నివగాంలో హల్‌చల్ చేసిన అనుకోని అతిథి 'హనుమాన్'

కొత్తూరు, మార్చి 16 ప్రభాతవార్త



ఎక్కడనుంచి వచ్చిందో గాని అందరినీ సరదాగా బెంబేలెత్తించింది ఒక కోతి. అసలే ఆదివారం. మధ్యాహ్నమంతా ఎండంతసేపూ ఇంటి పట్టునే ఉండాలి కనుక ఉదయం పూట షికారులా బయటకొచ్చిన విద్యార్థులకు భలే సందడి కలి గించింది. ఈ సండే గెస్ట్ అరుగులపై కూర్చుని, పెద్ద మేథావిలా ఆలోచిస్తున్నట్లు గోడలకి ఆనుకుని దర్జాగా కూర్చుని తెగ ఫోజులిచ్చింది. ఈ అనుకోని అతిథి కోజి మహారాజు దాబాలన్నీ దాటుకుంటూ ఊరంతా హల్‌చల్ చేస్తూ పిల్లలకు భలే వినోదాన్ని పంచింది. వాళ్లని ఎగిరి గంతులేసుకునేలా చేసింది. అరటి పళ్లు, కొబ్బరి చెక్కలు తదితర తినుబండారాలు దూరంగా ఉంచి పారిపోతుంటే ఆ ఆహారాన్ని ఎంచాక్కా ఈ మంకీ ఆరగిస్తుంటే బాలబాలికలంతా తెగ సంబరపడ్డారు. నివగాం ఊరంతా సందర్శన చేసిన సదరు మారుతి ఎక్కువ సమయం కాపువీధిలో గడిపి ఊరు దాటేసింది. మళ్లీ ఎప్పుడొస్తావ్ హనుమా అంటూ పిల్లలు ఆహ్లాదంగా టాటా బైబై చెప్పారు.

# బ్రెయిన్ ట్యూమర్ బాధితునికి ఎస్‌జిఎఫ్ ఆర్థికసాయం

ఇచ్ఛాపురం, మార్చి 16 ప్రభాతవార్త



మండలం ఈదుపురంనకు చెందిన సంతోష్ రౌళో బ్రెయిన్ ట్యూమర్‌తో బాధ పడుతున్నారు. శస్త్ర చికిత్స కొరకు 5లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు తెల్పడంతో నిరుపేదలైన కుటుంబ సభ్యులు దాతల సహకారం కొరకు ప్రాధేయపడుతున్నారు. విషయం తెలుసుకున్న ఎస్‌జిఎఫ్ సభ్యులు తక్షణ సాయంగా 10,500 రూపాయలు అందించారు.

# మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన నిమ్మగడ్డ, అంపిలి

కొత్తూరు, మార్చి 16 ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పాతపట్నం మాజీ శాసనసభ్యురాలు రెడ్డి శాంతమ్మ కృషితో కొత్తూరు మండలం ఒంద్రుజోలకు చెందిన నిమ్మగడ్డ కృష్ణమూర్తికి నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులుగా, గూనభద్రకు చెందిన అంపిలి బుచ్చిబాబుకు నియోజకవర్గ అంగన్వాడీ వింగ్ అధ్యక్షులుగా నియామకం జరిగినట్లు పాతపట్నం వైకాపా క్యాంపు కార్యాలయ వర్గాలు తెలిపాయి. ఈ మేరకు ఆదివారం కొత్తూరు మండల వైకాపా నేతలతో పాటు వివిధ విభాగాల నూతన అధ్యక్షులు నిమ్మగడ్డ కృష్ణమూర్తి, అంపిలి బుచ్చిబాబులు పాతపట్నం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతమ్మను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతమ్మకు కృతజ్ఞతలు తెలిపిన వారిలో కొత్తూరు పీఏసీఎస్ మాజీ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి గంధవరపు నాగేంద్ర మండల పార్టీ అధ్యక్షుడు గండివలస ఆనందరావు, ఎంపీటీసీ వనుము లక్ష్మీనారాయణ, కొత్తూరు ఎంపీపీ ప్రతినిధి ఎస్.రమేష్, బీసీ సెల్ అధ్యక్షులు నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ తిర్లంగి కృష్ణమోహన్, సంకు వరహాలింగం తదితరులు పాల్గొన్నారు.

# గ్లకోమాతో అంధత్వం ముప్పు

టెక్కలి, మార్చి 16 ప్రభాతవార్త

కంటి వ్యాధులలో గ్లకోమా తీవ్రతరమైనదని, గ్లకోమా సోకితే అంధత్వం సంభవించే ప్రమాదం ఉందని ఎల్.వి.ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ జిఎంఆర్ వరలక్ష్మి ప్రాంగణంలో గ్లకోమా కన్సల్టెంట్ ఆప్థల్మాలజిస్ట్ డాక్టర్ టి.సాయి యశ్వంత్ తెలిపారు. ఈ మేరకు గ్లకోమా వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఆదివారం బీచ్‌రోడ్‌లో గ్లకోమా అవగాహన వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా గ్లకోమా ఉన్న వారి సంఖ్య దాదాపు 80 మిలియన్లు ఉన్నదన్నారు. దాదాపు 50శాతం మందికి అది సోకినట్లు తెలిదని, వ్యాధి ముదిరిన వరకు లక్షణాలు బయట పడవన్నారు

శ్రీకాకుళం వార్త



# ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

శ్రీకాకుళం, మార్చి 16 ప్రభాతవార్త



తెలుగు ప్రజల ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించేందుకు ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు 124వ జయంతిని శ్రీకాకుళం జిల్లా యంత్రాంగం ఘనంగా నిర్వహించింది. శ్రీకాకుళం పాత బస్టాండ్ కూడలిలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఆముదాలవలస, నరసన్నపేట శాసనసభ్యులు కూన రవి కుమార్, బగ్గు రమణమూర్తిలతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆశయాలు భావితరాలకు ఆదర్శం. వారి విలువలన తెలియజేయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా ఆయన అడుగుజాడల్లో నడుస్తూ సత్యాగ్రహం, స్వాతంత్ర్య ఉద్యమంలో పొట్టి శ్రీరాములు చురుగ్గా పాల్గొన్నారని ఆయన గుర్తు చేశారు. ఆముదాలవలస శాసనసభ్యులు కూన రవికుమార్ మాట్లాడుతూ తెలుగువారి క్షేమం, అభివృద్ధి కోసం తమ జీవితాన్ని అర్పించిన త్యాగమూర్తి పొట్టి శ్రీరాములు. ఆయన ఆశయాలకు అనుగుణంగానే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వారు నెంబర్‌వన్‌గా ఉండాలని కోరుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలకు ప్రభుత్వం కృషి చేస్తుందని, స్వర్ణాంధ్ర విజన్ 2047 ప్రణాళికతో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే నెంబర్‌వన్‌గా నిలపాలని ముఖ్యమంత్రి లక్ష్యంగా పెట్టుకున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు భాగస్వాములయ్యారు.

# అంబేద్కర్ కాలనీ నిరుపేదలకు సీతయ్య ఫౌండేషన్ సహాయం

కంచిలి, మార్చి 16 ప్రభాతవార్త



దక్షత లేనటువంటి వయోవృద్ధులు, అనాధల సేవార్థం దాతల దాతృత్వంతో వృద్ధాశ్రమం సేవలు కొనసాగిస్తున్న సీతయ్య ఫౌండేషన్ సామాజిక సేవలో భాగంగా సోంపేట గ్రామానికి శివారులో ఉన్న అంబేద్కర్ కాలనీ నిరుపేదలకు శనివారం సాయంత్రం 4 బస్తాల బియ్యం, 2 ట్రేలు టమాట, పిల్లలు, పెద్దలకు బట్టలు మరియు పుట్టుకతోనే తల్లికి భారమైన దివ్యాంగ చిన్నారులకు తోడగా రెండు వీల్‌ఛైర్‌లను సంస్థ సహాయంగా అందజేసింది. దాతల దయతో సహాయ కార్యక్రమాలు కొనసాగిస్తున్నందుకు సీతయ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు గుల్ల రమేష్, మోహనరావులు సంతోషం వ్యక్తం చేశారు.

# ఈదుపురంలో 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర'

ఇచ్ఛాపురం, మార్చి 17 ప్రభాతవార్త



నెహ్రూ యువ కేంద్ర శ్రీకాకుళం ఆదివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండలం ఈదుపురం గ్రామ పరిధిలో పరిశుభ్రత మరియు ప్లాస్టిక్, పాలిథిన్ కవర్స్ నివారిద్దాంపై అవగాహన గ్రామసభలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర శ్రీకాకుళం హంగిర్ బెహరా, ఈదుపురం గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్.ప్రసాద్, ఎంపీడీఓ కె.రామారావు, పంచాయతీ సెక్రటరీ ఎస్.కృష్ణ, ఫిషరీష్ అసిస్టెంట్ అబ్దుల్ ముబీన్, ఫీల్డ్ మెన్ అరత బెహరా, ఈదుపురం ఫీషరీస్ మాజీ అధ్యక్షుడు గయా రామచంద్ర బెహరా, ఎంపీటీసీ దుబ్బు వివేకానంద, సిబ్బంది పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

నందిగాం, మార్చి 16 ప్రభాతవార్త



నందిగాంలోని వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ టెక్కలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ పేరాడ తిలక్ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామ్మూర్తి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కురమాన బాలకృష్ణారావు, మాజీ ఎంపీపీ ఎర్ర చక్రవర్తి, నందిగాం మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఊడికలపాడులో సత్యసాయి పల్లకి సేవా యాత్ర

కోటబొమ్మాళి, మార్చి 16 ప్రభాతవార్త



సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలు సందర్భంగా మండలం చీపుర్లపాడు పంచాయతీ ఊడికలపాడు గ్రామంలో ఆదివారం కోటబొమ్మాళి సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో సాయిపల్లకి సేవా యాత్రను ఘనంగా నిర్వహించారు. ఉదయం 6 గంటల నుంచే గ్రామంలో సాయి పల్లకిని ఏర్పాటు చేసి పూలమాలలతో అలంకరించి భక్తిప్రవత్తులతో సాయినామాన్ని పలుకుతూ రామనామం స్మరిస్తూ గ్రామంలో గల పురవీధుల్లో సాయిపల్లకిని భుజాలపై మోసి భగవంతుడి నామాన్ని స్మరించారు. దీంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. ఈ కార్యక్రమంలో భగవద్గీత ప్రవచనకారులు సనపల కరుణ్‌కుమార్, సాయి భక్తులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

జలుమూరు, మార్చి 16 ప్రభాతవార్త



మండలం ముఖలింగం గ్రామంలో ఉన్న గిరిదారి ఫిల్లింగ్ స్టేషన్, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద శ్రీకాకుళం జిల్లా అంధత్వ నివారణ సంస్థ సౌజన్యంతో విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వారిచే, గిరిధారి ఫిల్లింగ్ స్టేషన్ వారు బొంగు దొరబాబు శ్రీముఖలింగం గ్రామం వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం చేయడం జరిగింది. ఈ శిబిరంలో 62 మంది కంటి రోగులకు పరీక్షలు చేయగా 20 మందికి కంటి ఆపరేషన్‌కు ఎంపిక చేసి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తరలించారు. కంటి నరాల చికిత్స కోసం 1, కంటిపై పొర చికిత్స కోసం 2, కంటి నీటికాసుల చికిత్స కోసం 1, కంటి రెప్పల చికిత్స కోసం 2, చిన్నపిల్లల కంటి చికిత్స కోసం 1, వీరిని ప్రత్యేకంగా మా వద్ద ఉన్న స్పెషలిస్ట్‌లచే ఆసుపత్రిలో చికిత్స చేయుటకు ఈ శిబిరం నుంచి మా వద్దకు రిఫర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిధారి ఫిల్లింగ్ స్టేషన్ బొంగు దొరబాబు, శంకర్ ఫౌండేషన్ ఆప్తాలమిక్ ఆఫీసర్ రత్నం రాజు, శంకర్ ఫౌండేషన్ క్యాంపు కోఆర్డినేటర్ సిహెచ్.అశ్వని కుమార్, నర్సింగ్ స్టాఫ్ అనిత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



జలుమూరు మండలంలోని జెడ్పీహెచ్‌ఎస్ లింగాలవలస పాఠశాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ముందుగా మండల విద్యాశాఖ అధికారి బమ్మిడి మాధవరావు అధ్యక్షతన ప్రతిజ్ఞ చేస్తున్నట్లు హెచ్‌ఎం అప్పల సూర్యనారాయణ తెలిపారు. సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. (ప్రభాతవార్త-జలుమూరు)

